నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 27 డిసెంబర్ 2023 | WEDNESDAY, DECEMBER 27, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES


## నగరంలో 50 దాటిన కరోనా కేసులు

జూబ్లీహిల్స్, డిసెంబర్ 26: నగరంలో మరో 8 కరోనా కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు 45 కేసులు నమోదు కాగా, యాక్టివ్ కేసుల సంఖ్య 50 దాటేసింది. ఉస్మానియా దవాఖానలో అనారోగ్యంతో మృతి చెందిన ఇద్దరికి కరోనా పాజిటివ్‌గా తేలడం మరింత ఆందోళన కలిగిస్తున్నది. దీంతో వైద్యారోగ్యశాఖాధికారులు అప్రమత్తమయ్యారు.



## రాష్ట్రపతి నిలయంలో సందర్శకుల సందడి

సెంటర్ స్ప్రెడ్‌లో..

మొదటి రోజు వెయ్యి మంది పర్యాటకులు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి తదితరులు

# ముందు దరఖాస్తులు తర్వాతే గైడ్‌లైన్స్

## రేపటి నుంచి ప్రజా పాలన!

ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు.. 150 వార్డుల్లో కార్యక్రమం

ఆరు గ్యారంటీలను అమలు చేయడం మా ప్రధాన ధ్యేయం

ప్రజాపాలన సమీక్షపై హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబు

600 లొకేషన్లలో దరఖాస్తుల స్వీకరణ

నేడు గ్రేటర్ ప్రజా ప్రతినిధులతో సమావేశం

8

**ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు** ప్రజాపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తామని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రజాపాలన అమలుపై మంగళవారం బంజారాభవన్‌లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి మంత్రులు పొన్నం, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని 150 డివిజన్లలో 4800 మంది సిబ్బందితో కలిసి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో వార్డులో నాలుగు కౌంటర్లు 600 లొకేషన్లలో ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు, మహిళలకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బుధవారం స్వయం సహాయక బృందాలతో కలిసి దరఖాస్తు నమూనా పత్రాలను అందిస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగానే ప్రజాపాలనను చేపట్టి, దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, దరఖాస్తుల ద్వారా వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించిన తర్వాత ప్రత్యేక గైడ్‌లైన్స్‌ను ప్రకటించి అభయహస్తం అమలు చేసే కార్యక్రమాన్ని తీసుకుంటామని చెప్పారు. ఆరు గార్యంటీలను అమలు చేయడం మా ప్రధాన ధ్యేయమని, ఇచ్చిన వాగ్దానాలను ఈ ఐదేళ్ల కాలంలో అమలు చేస్తామని, ఈ విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని మంత్రులు స్పష్టం చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే పింఛన్ తీసుకుంటున్న వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇల్లు కావాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రులు చెప్పారు. కార్యక్రమంలో అధికారుల భాగస్వామ్యం, ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

- సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ)

# నేటి నుంచే చలాన్లపై డిస్కౌంట్

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

గ్రేటర్‌లోనే 70% పెండింగ్ చలాన్లు

గతంలోనూ కేసీఆర్ ప్రభుత్వం రాయితీలు

సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ) : మీ వాహనాలకు భారీగా చలాన్లు ఉన్నాయా.? మార్చి నెలలో కేసీఆర్ ప్రభుత్వం కల్పించిన రాయితీని వినియోగించుకోలేక పోయారా..? అయితే నూతన ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. వాహనాలపై చలాన్లు పెద్ద ఎత్తున పేరుకుపోవడంతో డిస్కౌంట్ కల్పిస్తూ.. బుధవారం నుంచి (డిసెంబర్ 27వ తేదీ) జనవరి 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఈ చలాన్ పోర్టల్ ద్వారా చెల్లించాలని ఉత్తుర్వులు జారీ చేసింది. గతేడాది మార్చి నెలలో కేసీఆర్ ప్రభుత్వం 50 నుంచి 70 శాతం రాయితీ ఇవ్వగా.. ఆ సమయంలో సుమారు 3 కోట్ల పెండింగ్ చలాన్లు క్లియర్ కాగా.. ప్రభుత్వ ఖజానాలో రూ.300 కోట్లు జమయ్యాయి.

### డిస్కౌంట్ ఇలా..

సెంటర్ స్ప్రెడ్‌లో..

| వాహనం కేటగిరీ | డిస్కౌంట్ | చెల్లించాల్సింది |
|---|---|---|
| టీఎస్ఆర్టీసీ బస్సులకు | 90% | 10% |
| ద్విచక్ర వాహనాలు | 80% | 20% |
| మూడు చక్రాల వాహనాలు | 80% | 20% |
| లైట్ మోటర్ వాహనాలు(కార్లు) | 60% | 40% |
| భారీ వాహనాలు | 60% | 40% |

# చెప్పింది ఒప్పుకో.. లేకుంటే తాటతీస్తాం..

విచారణ పేరుతో యువకుడికి చిత్రహింసలు

కేపీహెచ్‌బీ కాలనీ పోలీసుల అత్యుత్సాహం

ఘటనపై ఉన్నతాధికారుల దర్యాప్తు

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం : ఏసీపీ

2

**భార్య చెప్పినట్లు** విడాకుల ఒప్పందంపై సంతకం పెట్టాలని బాధితుడిని పోలీసులు చిత్ర హింసలు పెట్టారు. ''డీసీపీ ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చింది.. మేం చెప్పినట్లు చేయాలని అరికాళ్లు, చేతులపై విచక్షణా రహితంగా కొట్టారు. లబోదిబోమని మొత్తుకున్నా.. నోట్లో కర్రలు కుక్కి మరీ చితకబాదారు.'' ఈ ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో జరిగింది. కాగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ ఉన్నతాధికారులు తెలిపారు.

## పంజాగుట్ట సీఐ, మియాపూర్ ఎస్ఐ సస్పెన్షన్

3

## నేడు నగరానికి ఉప రాష్ట్రపతి

సాయంత్రం బేగంపేట నుంచి ఏవీ కాలేజీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు

3



## హెచ్‌పీఎస్‌లో తళుక్కుమన్న స్పోర్ట్స్ కార్లు

సెంటర్ స్ప్రెడ్‌లో..

హైదరాబాద్ కేంద్రంగా రాకెట్ వేగంతో దూసుకుపోయే స్పోర్ట్స్ కార్లను బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ శతాబ్ది వేడుకల్లో భాగంగా ప్రదర్శించారు. వందేండ్ల పండుగలో భాగంగా నేటితరం యువతను ఎంతగానో ఆకట్టుకునే లగ్జరీ కార్లు మంగళవారం సందడి చేశాయి.